# నవగ్రహ శాసనమే మానవజీవనమా?

ఈ భూమండలాన్ని, సమస్త జీవరాశిని నియంత్రించేది నవగ్రహశక్తి. ఈ నవగ్రహాలు ఏకమై ఒకే కాంతి కిరణంగా ఈ భూమండలంపై ప్రసరింపచేస్తున్నది. ఈ శక్తి కిరణాలలోని అద్భుత శక్తే మనిషికి, స్థలానికి మంచి చెడు కల్గిస్తున్నది. ఈ నవగ్రహాల శుభశక్తి ఏ ప్రాంతంపైన లేదా ఏ వ్యక్తి లేదా వ్యక్తులపైన అధికంగా ప్రసారమవుతుందో అట్టి ప్రాంతం, వ్యక్తి లేదా వ్యక్తులు అత్యంత సంతోష జీవనం పొందుతారు. ఈ భూమండలంపై ఉన్న అన్ని దేశాలు, అన్ని ప్రాంతాలు, సమస్త సర్వ జీవరాశి ఈ నవగ్రహశక్తి అదుపు ఆజ్ఞలతోనే మనుగడ సాగించుచున్నది. ఈ నవగ్రహాలు కేవలం ఏదో ఒక మతానికో, వర్గానికో చెందినవి కావు. ఈ భూమిపై జీవనం సాగించే మనిషి 'శక్తి' కిరణాలను దైవశక్తిగా భావించి, ఆ దైవశక్తికి వివిధ జాతులు, వివిధ నామాలను రూపొందించి పూజించడం ప్రారంభించారు. ఈ నవగ్రహాల శుభశక్తి అధికంగా ఉన్నవి కనుకనే అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, జపాన్, గల్ఫ్, ఇటలీ మున్నగు దేశాలు సుసంపన్నమైన దేశాలుగా వృద్ధి చెంది, అక్కడి సగటు మనిషి సైతం అత్యంత సుఖమైన భోగవిలాసమై, ఆధునిక జీవితాన్ని గడుపుచున్నాడు. దీనికి కారణం నవగ్రహ శుభశక్తే.

ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాలలో పసిపిల్లలకు త్రాగడానికి పాలు, గుక్కెడు గంజి లేని స్థితి. దీనికి కారణం నవగ్రహ శుభశక్తి లోపించడమే. ఏ పూజలు చేశారని? ఏ దేవుడికి మ్రొక్కారని ఆ సంపన్న దేశాలు ఉద్భవించాయెూ ఆలోచించుకోవాలి. మతం ముసుగులో దారుణాలకు, మోసాలకు, రకరకాల పూజాదిక్రమాలకు ఒకనాడు ఆఫ్రికా ఖండంలోని దేశాలు పేరుబడి, ఈ రోజున దైవ శాపానికి గురైనవి.

నవగ్రహ నియంత్రణమైన జన్మ – మానవ జీవన యాత్ర. వాస్తవానికి నిజమైన దైవం ఆ నవగ్రహాలే.

**–పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key